అవి ఐదు చిన్న గ్రామాలు. మాదలంగి, పాలెం, చెక్కవలస, చీడివల్లి, బాలచంద్రపురం! ఆ గ్రామాలకు కేంద్రంగా ఉంటుంది. గుమ్మడిగెడ్డ! మండు వేసవిలోనూ అంతో ఇంతో నీరు పారుతూ ఉంటుంది.

ఆ గెడ్డ ఒడ్డునే ఒక పురాతన శివాలయం! ఏడుతరాలు వెనుక ఒక మెట్టపై కట్టిన ఆలయమది! ఆ ఆలయానికి గొప్ప ఆకర్షణ రాతి స్తంభాలతో కట్టిన మండపం, కిందన వేసిన రాతి పలకలు సరైన సంరక్షణ లేక పగుళ్ళు పడ్డాయి. సజీవ వృషభం అంత ఎత్తులో ఉంది గర్భగుడికి ఎదురుగా ఏకశిలా నంది విగ్రహం! చుట్టుపక్కల పొదల్లో రకరకాల అడవిపూలు విరగపూస్తుంటాయి. పొదల అవతల దేవాలయానికి అభిముఖంగా పెద్ద మామిడి తోట!

ఆ తోట యజమాని విశ్వనాథం! అతడి తాత, తండ్రీ శ్రమపడి నిలబెట్టిన తోట అది. విశ్వనాథం ఒళ్ళొంచని మనిషి. ఉన్న భూమీ పుట్రాకౌలుకిచ్చి దర్జాగా ఉంటూ అందమైన జర్సీ ఎడ్ల గూడుబండి మీద పట్నం వెళ్ళి వస్తూ ఏ బాధ్యత లేకుండా హాయిగా ఉండడానికి అలవాటు పడ్డాడు.

తోటను సంరక్షించే బాధ్యత శివుడి పని అయింది. అనాథగా తిరుగుతున్న శివుడిని విశ్వనాథం తండ్రి చిన్నప్పుడే చేరదీశాడు. శివుడిలో నిజాయితీ అతడిని ఆకర్షించింది. ఆ నిజాయితీని నమ్మి తోటను అప్పజెప్పాడు. ఆ నమ్మకాన్ని ఎన్నడూ శివుడు వమ్ము చెయ్యలేదు. పెళ్ళి చేసుకున్నప్పటికీ శివుడికి భార్య మీదకన్నా తోట మీద ఆ తోట యజమాని మీదే మక్కువ ఎక్కువ.

ఆ విషయమే మనువాడిన కుంచమ్మ ఉడుకుమోత్తనంతో అడిగింది. అప్పుడు శివుడు చిరునవ్వు నవ్వుతూ, "నీకుతెలవదు లేయే, మా రాజుల్లా బతకడానికి మనకేం పొలం పుట్రా ఉన్నాయి? మనం మన బుగతను నమ్ముకుంటే బతుకెల్లిపోద్ది" అని నర్ది చెప్పాడు భార్యను.

ఆ రోజు నుంచి కుంచమ్మ కూడా తీరిక వేళలలో కానూ తోటకు వెళ్ళి పనిలో సాయం చేస్తుండేది.

తోట పేరుకు మామిడి తోటే అయినా శివుడి శ్రద్ధ వలన నిమ్మ దానిమ్మ, కొబ్బరి చెట్లే కాక తోటకు ప్రహరీలా ఆడి పెండికి కూడా చోటు దొరికింది.

ఒకరోజు విశ్వనాథం తోటకు వచ్చాడు. పెద్ద చదరపు రాతికట్టు నూతి నుంచి శివుడు ఏతాంతో నీరు తోడుతున్నాడు. కొత్తగా వేసిన పాదులకు మొక్కలకు కుంచమ్మ నీరు కడుతూంది. అప్పుడే వచ్చిన విశ్వనాథాన్ని చూసి ఇద్దరూ పనులాపి వచ్చారు. వ్వినాథం కొత్తగా నాటిన మొక్కలు చూశాడు.

ఒక్కమాటైనా అనలేదు. గబగబ తోటంతా కలయ తిరిగి వెళ్ళిపోయాడు. ఏ మాటా అనకుండా తమ కష్టాన్ని గుర్తించక వెళ్ళిపోతున్న అతడిని చూసి కుంచమ్మ బాధపడింది.

శివుడు కుంచమ్మ బాధపడడం గమనించి, "ఒసే కుంచీ! బాబుగారు పొగడరు తిట్టరు. అతగాని తీరే అంత. పోనీలే" అంటూ మళ్ళీ ఏతాం ఎక్కి నీళ్ళు తోడడం ఆరంభించాడు.

శిశిరం వెళ్ళి వసంతం వచ్చింది. మామిడి పూత దట్టంగా ఉంది. శివుడు చాలా ఆనందించాడు. ఒకరోజు యజమాని ఇంటికి వెళ్ళి, "బాబుగేరూ! మీరో పాలి తోటకురండి, సూడ్డానికి ముచ్చటేస్తుంది!" చెప్పకుండా ఉండలేకపోయాడు.

విశ్వనాథం కాళ్ళకు చెప్పు లేసుకున్నాడు. శివుడితో కదిలాడు. శివుడు సరదా పడ్డాడు. తోట వరకు వచ్చారు. ఇంతలో ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలా, "శివుడూ! అర్జెంట్‌గా పట్నం పోవాలి తోట మరోసారి చూస్తాలే" అన్నాడు.

ఈ సారి శివుడు కూడా బాధపడ్డాడు.

దూరాన్నే ఆగిన యజమాన్నీ దిగులుతో ఒంటరిగా వస్తున్న మొగుణ్ణి చూసింది కుంచమ్మ. శివుడు వచ్చాక అదేటి మావా ఆళ్ళకు శ్రద్ధ లేనప్పుడు నువ్వేటి సెయ్యగలవ్! ఎందుకు బాధ పడతావో!" అంది.

కాలం గడుస్తూంది. వాతావరణంలో మార్పు వచ్చింది. వారం రోజులు ఆకాశంలో మబ్బు వేసింది. ఒకరోజు నల్లని మేఘాలు అలముకున్నాయి. ఈదురు గాలి దానికి తోడు వానజల్లు! మామిడి పువ్వు చాలా వరకు నేల పడింది. శివుడి మనస్సు విలవిలలాడి

కథ

# శివుడు





–బెలగాం భీమేశ్వరరావు

పోయింది. తోటను చూసిన విశ్వనాథం కూడా దిగులువడ్డారు. అంతలో శివుడు, "దేవుడు నల్లగ నూడాలి బాబూ! మిగిలిన వువ్వయినా కాయ కాస్తే అదే వదివేలు. వంటకు మీకు కొదఉండదు!" యజమానికి ధైర్యం చెప్పాడు.

ఆకాశంలో మబ్బులు తొలగిపోయాయి. ఎండచుర్రున తగులుతూంది. శివుడి మనస్సు కుదట వడింది. ఒంటరిగా వగలూ రాత్రి తోటను కనిపెట్టుకు కూర్చుంటున్నాడు. అప్పుడప్పుడూ కుంచమ్మ కావలాకు వస్తే కునుకు తీస్తున్నాడు. లేకపోతే అది కూడా లేదు. తోట బాగా వండాలి. మా బతుకు నిలవాలి' అదే శివుడి ధ్యాన అయింది. తోటను విడిచి ఎటూ వెళ్ళలేదు.

నెల గడిచింది. ప్రకృతి వైవరీత్యాలేవీ జరగలేదు.చెట్టు మీద మామిడి కాయ కందవట్టింది. శివుడు ఆనందించాడు.

ఒకరోజు అర్ధరాత్రి! తోటలో అలికిడి అయింది. శివుడు త్రుళ్ళి వడ్డాడు. కాయలు కోసుకుపోడానికి వచ్చిన దొంగ అనుకొని బాణాకర్రను చేతిలోకి తీసుకున్నాడు. 'శివుడూ!' అన్న పిలువు వినబడకపోతే ఆదుర్దాగా వస్తున్న ఆ ఆకారం నడుం విరిగిపోయేదే.

స్వరం గుర్తించి శివుడు చప్పున బాణాకర్రను కింద వడేశాడు, "ఏటి ఎంకటీ! ఇంత రాతిరేవొచ్చావు?" అని అడిగాడు.

"కుంచమ్మ వురిటి నొప్పులతో కిరకిరలాడిపోతుందిరా మంత్రసానొచ్చి నూసింది గాని నాబం నేదనీసిందిరా. బేగెల్లి సెక్కలనలోని ఆశారిబావుని వొట్టుకు రమ్మన్నాదిరా. అతగాడు నూది మందిస్తే ఎలాగుంటదో అని దాని ఆశ" శివుడింటికి పొరుగునే ఉన్న వెంకటి గాబరా పెట్టేడు.

శివుడికి కాళ్ళూ చేతులాడలేదు. భోరున ఏడ్చేశాడు. వెంకటి ఓదార్చి ధైర్యం చెప్పాడు. ఇద్దరూ చెక్కవలన బయలుదేరారు. శివుడు తోటను విడిచి పెట్టేడేగాని అతని మనన్సు కీడును శంకిస్తూనే ఉంది. తోటలో దొంగలు దిగేటట్టు కాయలు దొంగిలించినట్టు ఒకటే ఆలోచనలు.

చెక్కవలన ఊళ్ళోకి ఇద్దరూ చేరుకున్నారు. డాక్టర్‌ని లేపి విషయం చెప్పారు. డాక్టర్ వెంటనే మందుల పెట్టెతో మాదలంగి బయలు దేరాడు.

డాక్టర్ వచ్చే నరికి ఇరుగు పొరుగు అమ్మలక్కలు ఆశ వదలు కొని నిలబడ్డారు. శివుడు డాక్టర్ కాళ్ళు వట్టుకున్నాడు.

"లే, శివయ్యా! భయవడకు. మనం ధైర్యంగా ఉండి పేషంట్‌కి ధైర్యం కలిగించాలి" శివుడిని ఓదార్చి వైద్యం అరంభించాడు డాక్టర్.

డాక్టర్ శ్రమ ఫలించింది. శివుడి అదృష్టం వండింది. తెల తెల వారుతుండగా కుంచమ్మ వండంటి మగబిడ్డను కన్నది.

శివుడు క్షణం కూడ ఆలస్యం చెయ్యలేదు. భార్యను అమ్మలక్కలకు అప్పజెప్పి శివుడు తోటకు వరుగెత్తేడు.

అంతే! అతడు అనుకున్నంత జరిగింది. తోట మొదట్లో ఉన్న రెండు బంగిని వల్లి చెట్ల కాయలు కొన్ని కనిపించలేదు. శివుడి గుండె దడ దడ లాడింది. వరుగున విశ్వనాథం ఇంటికి వెళ్ళి విషయం చెప్పాడు.

విశ్వనాథం అంతెత్తున మండివడ్డాడు. శ్రద్ధ, జాగ్రత్త లేదన్నాడు. మళ్ళీ అలాంటిది జరగకూడదన్నాడు శివుడు తోటకు వచ్చి కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు.

రోజులు గడుస్తున్నాయి. మామిడి కాయలు బాగానే వక్వానికి వచ్చాయి. ఆ చుట్టు ప్రక్కల ఉన్న తోటల్లో విశ్వనాథం తోట ఉన్నంతలో బాగా వండింది. విశ్వనాథం అప్పుడప్పుడు తోటకు వచ్చి చూస్తున్నాడు.

శివుడు మౌనంగా ఉంటూండడం చూసి "నువ్వు అలాంటి వాడివి కావని నాకు తెలును. ఆ రోజు ఎందుకో చిరాకులో ఉన్నాను. ఆ నమయంలో నువ్వు వచ్చావు అనవనరంగా నానోరు జారాను మరేమీ అనుకోకు. వంట ఫలితం చేతి కొచ్చే నమయం జాగ్రత్త!" విశ్వనాథం నచ్చచెప్పాడు.

శివుడు అప్పుడు నోరు తెరిచాడు. "మీ నాన్నగోరి కాలం నుంచి నాను మనలుతున్నాను. పేనం యిడడానికి ఇష్టపడతాను కాని మాట కాయను. ఆ రోజు నాను కాయలను తోట కాడి నుంచి దాటించి లేదు. తోటన నాను లేని నమయం కనిపెట్టి కాయలు కాజేసిననారు దొంగ నాయాలలు!" పౌరుషంతో ముఖం ఎర్రబడింది. విశ్వనాథం మరి మాటలు పెంచలేదు.

అమావాస్య ఇంకా రెండోజులుంది. అమావాస్య దాటాక కాయలు దింపించడానికి విశ్వనాథం నర్వనన్నాహాలు చేశాడు. శివుడికి రాత్రుళ్ళు నిద్రలేదు. కుంచమ్మను తోడుగా ఉండమన్నాడు. కుంచమ్మ వసిబిడ్డతో తోటకొచ్చి చిన్న పాకలోనే ఉంటున్నది.

ఒక రాత్రి చుక్కలతో తళ తళలాడే ఆకాశం చూస్తుండగానే కారు మేఘాలతో నల్లబారి పోయింది. ఉన్నట్టుండి మెరువులు ఉరుములు. శివుడు తుళ్ళివడి కుంచమ్మను లేపాడు. చిన్న చిన్న చినుకులు వడుతూంటే చిన్న పిల్లాడితో ఇద్దరూ తోటలో నున్న గుడిసెలోకి వెళ్ళిపోయారు.

కొంతసేవు గడిచింది. చినుకులు ఆగిపోయాయి. గాలి మెరువులు మాత్రం తీవ్రంగా ఉన్నాయి. ఉన్నట్టుండి ఉక్కిరి బిక్కిరి చేసే గాలి దుమారం తోటలోకి వచ్చింది. గుడిసె మీద తాటాకు కమ్మలు ఎగురుతున్నాయి. గుడిసే క్షణంలో అయినా కూలిపోతుందేమో అనిపించింది. గాలి తీవ్రత తగ్గలేదు.

చెట్ల నుంచి కాయలు దుబ్బుదుబ్బున కింద వడుతున్నాయి. శివుడి గుండెకు అవి నమ్మెట పోట్లే అవుతున్నాయి. గాలికి వర్షం తోడయింది. తోటలో ఉండడం ప్రమాదమని శివుడు గ్రహించాడు.

భార్య పిల్లడితో ఎట్లాగో తోట నుంచి బయటకు వచ్చాడు శివుడు! అంతలో ఆకాశంలో పెద్ద మెరువు మెరిసింది. ఆ వెంటనే నెత్తిమీద వడ్డట్టు పెద్ద పిడుగు ధనేల్! మని దగ్గరలోనే వడింది. జీవితంలో శివుడు ఎప్పుడూ అంతగా భయవడలేదు. "కుంచీ! మరిక్కడ ఉండలేం వద! మండవంలోకి ఎలిపోదాం. బిడ్డడు జాగర్త, వద! వద!" అన్నాడు.

బురదలో జారుతూ లేస్తూ గుట్ట మీద ఉన్న మండవం చేరుకున్నారు. మండవంలో గంటలు గాలికి ఊగిమోగుతున్నాయి. గర్భగుడి అంతా కటిక చీకటి! "బగమంతుడా! ఏటీ పెలయం. కాపాడు దీనబందా!" శివుడు దైవాన్ని ప్రార్థిస్తున్నాడు. తోటకేసి చూస్తున్నాడు.

అంతలో పెద్ద మెరువు మెరిసింది. ఆ మెరుకు కాంతిలో ఎవరో మనుష్యులు కొందరు తోటలో తిరుగాడుతున్నట్టు కనిపించింది. శివుడు నమ్మలేక పోయాడు. కుంచమ్మను చూడమన్నాడు. కుంచమ్మ చూసింది." ఒర్నాయనో మడునులే! కాయలు గోనెనంచులతో ఏసుకుంటున్నారు." అంది. వెంటనే శివుడు లేచి వరుగుతీశాడు.

"ఆగు మావా ఆగు!" కుంచమ్మ వారించబోతున్న కేక గాలిలో కలసిపోయింది. అంతే! మరుక్షణంలో "కుంచీ నచ్చానే!" భూనభోంతరాలు దద్దరిల్లునట్టు అరిచాడు: మామిడి కొమ్మ ఫెళ్ళున విరిగి అతడి మీద వడింది.

హఠాత్ వరిణామానికి దొంగలు పారిపోయారు. మెరువుల వెల్తురులో కుంచమ్మ భర్తను వెతుక్కుంటూ వచ్చింది. భర్త మీద వడి ఉన్న చెట్టు కొమ్మను శక్తినంతా కూడదీసుకొని ప్రక్కకు నెట్టింది. శివుడి తలకు పెద్ద గాయమే అయింది. రక్తం ధారలై కారుతూంది. కుంచమ్మకు దుఃఖం పొర్లు కొచ్చింది: "మావా! దవిర్యంగా ఉండు. తోడు వట్టుకుంటాను. రా. మంటవంలో కెలిపోదాం" ఆమె గొంతు పూడుకు పోతూంది.

శివుడు లేవ లేక పోయాడు. కుంచమ్మకు భయం వేసింది, విశ్వనాథం ఇంటికి వరుగుతీసింది.

* * *

విశ్వనాథం డాబా మీద గదిలో స్నేహితులతో చీట్ల పేక ఆడుకుంటున్నాడు. కుంచిని చూసి, "ఏమే ఈ వేళప్పుడు వచ్చావ్?" అని అడిగాడు. కుంచి రోదిస్తూ శివుడికి దెబ్బ తగిలిన విషయం చెప్పింది.

"మావను వట్నం తీనుకెల్లాలి బాబు. పాలేరుతో మీ ఎడ్లబండి కట్టించండి. ఆడికి పేనం పోసి వున్నెం కట్టుకోండి!" రెండు చేతులూ ఎత్తి ఆమె నమస్కరించింది.

విశ్వనాథం కూర్చున్న చోటు నుంచి కదలలేదు. "ఈ బురదలో జెర్సీ ఎడ్లు వట్నంకి ఎలా వెళ్తాయి కుంచాలూ! పాలేరు కూడా ఇంట్లో లేడు!" అబద్ధ మాడేడు. ఖరీదైన జెర్సీ ఎడ్లు మనస్సులో మెదిలాయి. "రే – మన ఊర్లో అప్పిగాడున్నాడుగా. వాడికి చూపించు. ఏదైనా వనరు వేసి గాయానికి కట్టు కడతాడు. అర్జంట్‌గా ఆ వని చేయించు. గాయం పెద్దదని అంటున్నావు. ప్రాణం మీదకు రాగలదు. తొందరగా వెళ్ళు!" అంటూ తిరిగి ఆటలో నిమగ్నమయ్యాడు.

యజమాని అంతర్యం గ్రహించిన కుంచమ్మ రగిలిన మనస్సుతో మొగుణ్ణి రక్షించు కునేందుకు తిరిగి వరుగు తీసింది.

చాటుగా ఇదంతా గమనించిన పాలేరు ఆ రాత్రే జెర్సీ ఎడ్లను నంతకు వంపి దొంగతనంగా తోటలో మామిడి కాయలు పూర్తిగా దించి అమ్మివేసిన విషయం యజమానికి ఎవరూ చెప్పలేదు.

* * * *



"చంద్రా! ఆలస్యంగా ఇంటికొచ్చావేమిటి?" గద్దిస్తూ అడిగాడు తండ్రి.

"మా మాస్టారు నిద్రపోయారు నాన్నా!" వినయంగా జవాబిచ్చాడు కుమారుడు.

"మీ మాస్టారు నిద్రకు నీ ఆలస్యానికి లింకేవిట్రా" చిరాకుపడ్డాడు తండ్రి.

మా మాస్టారు నిద్రలేస్తేనే కదా నన్ను నిద్ర లేపేది?

చంద్రమోహన్